ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య ముఖ్యమంత్రుల స్థాయిలో జరుగనున్న రేపటి సమావేశానికి హైదరాబాద్ లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.
2. హైదరాబాద్ అవుటర్ రింగురోడ్డు పరిసర ప్రాంతాలలో ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు, విద్యుత్ రంగంలో కొత్త విధానాలను ప్రవేశ పెట్టనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
3. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీలు ఈరోజు రాష్ట్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించా .
4. నీట్ పీజీ – 2024 ప్రవేశ పరీక్షను ఈ నెల 11వ తేదీన రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. జాతీయ వైద్య విజ్ఞాన శాస్త్ర పరీక్షల మండలి సవరించిన ఈ తేదీలను ఈరోజు ప్రకటించారు.

-----

ముఖ్యమంత్రుల సమావేశం:

తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య ముఖ్యమంత్రుల స్థాయిలో జరుగనున్న రేపటి సమావేశానికి హైదరాబాద్ లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. తెలంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, పునర్ వ్యవస్థీకరణ అంశాలపై మొదటిసారిగా జరుగుతున్న ఈ సమావేశానికి హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ ను వేదికగా నిర్ణయించటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ అనంతరం పెండింగులో ఉన్న పలు అంశాలపై చర్చించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి N

చంద్రబాబు నాయుడు చేసిన ప్రతిపాదనకు  తెలంగాణా ముఖ్యమంత్రి A రేవంత రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 లోని షెడ్యూలు -9 షెడ్యూలు - 10 ల్లోని పలు అంశాలపై ఈ సందర్భంగా చర్చ జగనుంది. దీంతో అధికారులు సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు.

-------MSL

**IPC**

హైదరాబాద్ హైటెక్స్ లో జరిగే భారతీయ ఔషధ తయారీ మహాసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి విదేశాలకు మందుల ఎగుమతి పెరగాలని చెప్పారు. అవుటర్ రింగురోడ్డు పరిసర ప్రాంతాలలో ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు, విద్యుత్ రంగంలో కొత్త విధానాలను ప్రవేశ పెట్టనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఫార్మా రంగం కేంద్రంగా హైదరాబాద్ వృద్ధి చెందుతుందని చెప్పారు.  పెట్టుబడిదారులకు అవసరమైన సదుపాయాలు ముఖ్యంగా కృత్రిమ మేధ విషయంలో మద్దతును అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కాగా రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ... గత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో అవుటర్ రింగురోడ్డు వచ్చిందని, దాంతో హైదరాబాద్ లో ఐటీ పరిశ్రమ వృద్ధి చెందిందని చెప్పారు. సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఆయనీసందర్భంగా ఆయన ఈ సందర్భంగా కోరారు.

**SHANKAR**

**SINGARENI**

సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీలు ఈరోజు రాష్ట్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్, న్యూ డెమొక్రసీ పార్టీల కార్యకర్తలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ కుట్రకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.  హైదరాబాద్ లోని సింగరేణి బొగ్గు

గనుల ప్రధాన కార్యాలయం వద్ద నిరసనకారులు బొగ్గు గనుల వేలంపాటను ఆపివేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో సిపిఐఎంఎల్, న్యూడెమోక్రసీ పార్టీ కార్యకర్తలను ఈ ఉదయం రామగుండం ఎన్టీపీసీ పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి కరీంనగర్ లో నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటీకరించేందుకు ప్రయత్నించడం తప్పని అన్నారు. గతంలో గోదావరి ఖనిని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ సింగరేణి బొగ్గు గనులను ప్రయివేట్ పరం చేసే ప్రశ్నే లేదని చెప్పి ఇప్పుడు ఆ హామీని విస్మరించారని చాడ వెంకటరెడ్డి విమర్శించారు.

**PTCs/SDP**

హుస్నాబాద్

తెలంగాణ రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మిషన్ భగీరథ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్, గిరిజన సంక్షేమం, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయం, విద్యుత్తు, డిఆర్డిఏ తో పాటు పలు శాఖలపై మంత్రి సుదీర్ఘంగా ఐదు గంటల పాటు చర్చించారు.

- **పిటిసి,** సిద్దిపేట

**JITENDRA - FATTY LIVER**

ఫ్యాటీ లివర్ అంటే కొవ్వు పేర్కొన్న కాలేయంలోని వివిధ దశలను గుర్తించేందుకు సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన రోగనిర్ధారణ పరీక్షలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈరోజు కొత్త ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో మెటబాలిక్ లివర్ వ్యాధులను నివారించడం, నయం చేయడం కోసం ఇండో-ఫ్రెంచ్ లివర్ అండ్ మెటబాలిక్ డిసీజ్ నెట్‌వర్క్ ను ప్రారంభించిన సందర్భంగా డాక్టర్ సింగ్ ఈ విషయం చెప్పారు. కాలేయ సాధారణ జీవక్రియ

వ్యాధికి సంబంధించిన కీలక సమస్యలను పరిష్కరించడం ఈ నెట్‌వర్క్ లక్ష్యంగా ఉందని మంత్రి చెప్పారు.

**NSD**

**పొన్నం - వనమహోత్సవ్**

సిద్ధిపేట్ జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈరోజు హుస్నాబాద్ లో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పిలుపునిచ్చారు.

- పిటిసి, సిద్ధిపేట్

**NALSAR**

శామీర్ పేట్ లోని నల్సార్ విశ్వవిద్యాలయంలో రేపు క్యాపిటల్ ఫౌండేషన్ నిర్వహించే వార్షిక ఉపన్యాస, అవార్డు ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎ.కే. పట్నాయక్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. భారత రాజ్యాంగం మౌలిక సూత్రాలకు విస్తృత ప్రచారం కల్పించే లక్ష్యంతో తెలుగులో రూపొందించిన నాలుగు నెలల ఆన్ లైన్ కోర్సు కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. క్యాపిటల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అవార్డులను ప్రదానం చేస్తారు.

- **PN**

**NEET-PG EXAM**

నీట్ పీజీ – 2024 ప్రవేశ పరీక్షను ఈ నెల 11వ తేదీన రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. జాతీయ వైద్య విజ్ఞాన శాస్త్ర పరీక్షల మండలి సవరించిన ఈ తేదీలను ఈరోజు ప్రకటించారు. గత నెలలో నిర్వహించవలసిన ఈ పరీక్షను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

**భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లా మహాముత్తరం మండలం నీతి ఆయోగ్ కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మహా ముత్తారం మండలాన్ని నీతి

ఆయోగ్ ఆశావాహక బ్లాక్ గా ప్రకటించిన నేపథ్యంలో ఈరోజు సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

బైట్ : ....

- పిటిసి, హనుమకొండ జిల్లా

**సంపూర్ణత అభియాస్ కార్యక్రమం....**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం ఎంపికైంది. ఈ కార్యక్రమాన్ని గంగారం మండలంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ శ్రీవాత్సవ్ పాల్గొని, టోప్పో మొక్కలు నాటి అనంతరం రైతు వేదికకు ఇరువైపులా గిరిజనులు, అంగన్వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ సాంప్రదాయ నృత్యాలతో కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ.... వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళలు శిశువుల సంక్షేమం తదితర అంశాలపై సంపూర్ణత అభియాన్ ద్వారా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు.

- పిటిసి, మహబూబాబాద్

**BRS**

ఈరోజు నాంపల్లిలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిరసనకు ప్రయత్నించిన బిఆర్ఎస్ పార్టీ పక్ష విద్యార్థులను నగర పోలీసులు అరెస్ట్ చేశారు. నిరుద్యోగ JAC బ్యానర్ తో బిఆర్ఎస్ విద్యార్థి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో సహా విద్యార్థి సంఘాల నాయకులు TGPSC కార్యాలయం ముందు ధర్నా చేయడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులకు, విద్యార్థులకు మధ్య ఘర్షణ జరిగింది. విద్యార్థినాయకులు, ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేసి సమీప

పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచాలని, డిఎస్సీ పరీక్షను వాయిదా వేసి డిశంబర్ లో నిర్వహించాలని నిరుద్యోగ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు.

PN

**GANG**

పర్ధి దొంగల ముఠా పేరుతో నలుగురున్న ఒక గ్రూప్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా కొడవళ్ళతో దాడికి దిగడంతో, పోలీసులు రెండుసార్లు గాలిలోకి కాల్పులుజరిపారు. ఈ ముఠా జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహనాల నుంచి సామానులను దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం గస్తీ తిరుగుతూ ఈ ముఠాను గుర్తించింది. పెద్ద అంబర్ పేట్ వద్ద అవుటర్ రింగ్ రోడ్డుపై ఈ ముఠాను పట్టుకుంటున్నప్పుడు వారు పోలీసుల పైకి కొడవళ్ళతో దాడికి దిగారు. దీంతో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి వారిని అరెస్ట్ చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది.

PN

**BHARAT GAURAV**

భారతీయ రైల్వేల ఆహార సరఫరా, పర్యాటక సంస్థ IRCTC భారత్ గౌరవ్ పేరుతో మరోసారి తీర్ధయాత్రను నిర్వహించనుంది. "సికింద్రాబాద్ – అయోధ్య – కాశీ" పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో నిర్వహించే ఈ తీర్ధ యాత్ర ఈ నెల 9 నుంచి 17వ తేదీ వరకు సాగుతుంది. ఈ నెల 9వ తేదీన సికింద్రాబాద్ నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్ రాజ్ పుణ్యక్షేత్రాలు సందర్శించవచ్చునని దక్షిణమధ్య రైల్వే తెలియచేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైలు ప్రయాణీకులకు ఇది ఒక మంచి అవకాశమని, అయోధ్యలో రామజన్మభూమిని, కాశీలో జ్యోతిర్లింగ దర్శనం చేసుకోవచ్చునని రైల్వే ఆ ప్రకటనలో పేర్కొంది.

PN

**TGSRTC**

ఈరోజు హైదరాబాద్ బహదూర్ పురా ఆర్టీసీ బస్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది ఒక గర్భిణీ సురక్షితంగా ప్రసవించడానికి సహాయపడ్డారు. శ్వేతా రత్నం అనే గర్భిణీ

1 జడ్ నంబర్ బస్సు ఎక్కి, బహదూర్ పురా చేరుకున్న సమయంలో పురిటినొప్పులకు గురవ్వగా, వెంటనే బస్ కండక్టర్ ఆర్. సరోజ డ్రైవర్ ను అప్రమత్తం చేసి, మరో మహిళ సహాయంతో శ్వేతారత్నం సుఖ ప్రసవానికి తోడ్పడ్డారు. తర్వాత ఆమెను సమీప ప్రభుత్వాసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

**DESK**

**BHARAT GAURAV**

భారతీయ రైల్వేల ఆహార సరఫరా, పర్యాటక సంస్థ IRCTC భారత్ గౌరవ్ పేరుతో మరోసారి తీర్థయాత్రను నిర్వహించనుంది. "సికింద్రాబాద్ – అయోధ్య – కాశీ" పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో నిర్వహించే ఈ తీర్థ యాత్ర ఈ నెల 9 నుంచి 17వ తేదీ వరకు సాగుతుంది. ఈ నెల 9వ తేదీన సికింద్రాబాద్ నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్ రాజ్ పుణ్యక్షేత్రాలు సందర్శించవచ్చునని దక్షిణమధ్య రైల్వే తెలియచేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైలు ప్రయాణీకులకు ఇది ఒక మంచి అవకాశమని, అయోధ్యలో రామజన్మభూమిని, కాశీలో జ్యోతిర్లింగ దర్శనం చేసుకోవచ్చునని రైల్వే ఆ ప్రకటనలో పేర్కొంది.

**PN**

JOINED

గత రాత్రి హైదరాబాద్ జుబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో దండె విఠల్, భానుప్రసాద్, బుగ్గరపు దయానంద్, ఎమ్మెస్ ప్రభాకర్, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్య ఉన్నారు. వీరికి ముఖ్యమంత్రి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే ఈ కార్యక్రమం BRS రిగింది. ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్సీల చేరికతో శాసనమండలిలో కాంగ్రెస్ బలం 12కి పెరిగింది.

\- మిడ్ డే

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 5th JULY, 2024**

- **SDP : HR**



-

**GANG:** The police fired two rounds in the air and apprehended a four-member group of criminals called the "Parthi theft gang", which attacked cops with sickles under Rachakonda limits. According to the police, the gang was recently been involved in stealing goods from parked vehicles on the National Highway. The Nalgonda police formed a special team under Superintendent of Police (SP) Sharat Chandrapawar while on patrolling the police team recognised the gang and pursued them. During the chase, the gang entered the jurisdiction of the Rachakonda Police Commissionerate. As the police tried to apprehend the gang on the Outer Ring Road (ORR) at Pedda Amberpet, the miscreants attacked the cops with sickles. In response, the police fired in the air and successfully nabbed the four gang members. Further investigation is underway, the police added. PN 11

**BRS:** The city police arrested BRS allied students' wing leaders when they attempted to protest at the Telangana Public Service Commission (TGPSC) office in Nampally today. The students' wing leaders, including BRS Vidyarthi President Gellu Srinivas Yadav, under the banner of Unemployed JAC, tried to protest at TGPSC office. The police intervened and it led to a scuffle between two groups. The police detained protesters and shifted them to various local police stations. The Unemployed JAC leaders demanded an increase in Group 2 and 3 posts and those examinations be conducted in December and postponement of the DSC. PN 8

**JOINED:** In a major setback to the BRS party, its six Members of the Legislative Council (MLCs) joined the Congress in the presence of Chief Minister Revanth Reddy and AICC incharge Deepa Das Munshi at Chief Minister's residence, Jubilee Hills in Hyderabad yesterday night. The MLCs Dande Vitthal, Bhanu Prasad, Buggarapu Dayanand, M S Prabhakar Rao, Egge Mallesham, and Baswaraju Saraiah, were welcomed into the party by Revanth Reddy by presenting them with party scarves. Revenue Minister Ponguleti Srinivas Reddy, former Minister Sudarshan Reddy, senior Congress leader Surender Reddy and others were also present at the event. The induction program took place shortly after Chief Minister Revanth Reddy arrived in Hyderabad from New Delhi. With the addition of the six BRS MLCs, the strength of the Congress in the Legislative Council has increased to 12. MIDDAY 12

**NALSAR:**Chief Minister Revanth Reddy will be the chief guest for Capital Foundation's annual lecture and awards function of NALSAR University of Law in Shamirpet tomorrow. Telangana High Court Chief Justice Alok Aradhe, Supreme Court former Judge Justice A.K. Patnaik and other dignitaries will attend. An online four months course in Telugu on "Constitution of India", designed and prepared by NALSAR University to take the basics of Indian Constitution to a wider public, will be launched by Revanth Reddy. Awards instituted by Capital Foundation will also be conferred on this occasion. PN 8

**NEET-PG EXAM:** NEET-PG Entrance Examination 2024 will be held on 11th of next month and to be conducted in two shifts. The National Board of Examinations in Medical Sciences issued the revised schedule of the examination today. The exam was postponed in last month a day ahead of the scheduled date of examination. NSD 4

**SINGARENI:** Left parties staged protest demonstrations at the district collectorate offices in protest against the auction of Singareni coal blocks today. CPI, CPI (M), and CPI (ML) New Democracy activists participated in the protests and raised slogans against Union government's conspiracy to privatize Singareni coal mines. In Hyderabad at Singareni Collaries head office, the demonstrators protested in front of office demanding stoppage of auction of coal blocks. In Peddapalli, CPI (ML) New Democracy activists were taken into preventive custody by Ramagundam and NTPC police early this morning. Participating in protest in Karimnagar, CPI national leader Chada Venkat Reddy found fault with Union government for trying to privatize Singareni through auctioning coal blocks. He recalled Prime Minister's assurance during his visit to Godavarikhani that there was no question of privatization of SCCL. He said Prime Minister is acting against his promise. Stating that Singareni was a lifeline of Telangana since about 1.25 lakh workers including regular and contract workers are getting employment in it. CPI leader stressed the need to protect the company. Union Coal Minister Kishan Reddy, who claims himself as 'Telangana Bidda' (son of Telangana), should take initiative to prevent the privatization of Singareni, he added. PTCs/SDP 18

**IPC:** Deputy Chief Minister Bhatti Vikramarka highlighted the increasing pharma exports from Hyderabad to foreign countries during his address at the Indian Pharmaceutical Conference held at Hitex in Hyderabad. He announced plans to establish Pharma clusters on the peripherals of Outer Ring Road (ORR) and introduce new policies in power sector. IT Minister Sridhar Babu who also participated stressed Hyderabad's growing status as the Center of the Pharma sector. He assured investors of government's commitment to providing necessary facilities and support, especially in the era of Artificial Intelligence (AI), the sector Hyderabad is making advancements. R&B Minister Komatireddy Venkatreddy praised the development of the ORR during the tenure of YSR and the influx of IT industries to Hyderabad. He urged industrialists to contribute to the development of rural areas through corporate social responsibility (CSR). SHANKAR 12

**BHARAT GAURAV:** Indian Railways Catering and Tourism Corporation (IRCTC) has planned another trip of the Bharat Gaurav tourist train from Secunderabad - Ayodhya – Kashi: Punya Kshetra Yatra from July 9 to 17. The Punya Kshetra Yatra: Ayodhya – Kashi Bharat Gaurav Tourist train will commence its journey from Secunderabad Railway Station on July 9. This 9-day tour of the Punya Kshetra Yatra will cover the divine pilgrimage places of Gaya, Varanasi, Ayodhya, and Prayagraj, a SCR statement said today. Punya Kshetra Yatra offers a unique opportunity for rail passengers of Telangana and Andhra Pradesh to have darshan of newly constructed Ram Janmabhoomi in Ayodhya and one of Jyotirlingas, the Kashi Vishwanath Temple. PN 10

**TGSRTC:** The staff of Telangana State Road Transport Corporation (TGSRTC) helped a pregnant woman deliver a baby girl safely in an RTC bus at Bahadurpura today. The woman, Swetha Ratnam, boarded the 1Z number bus and on reaching Bahadurpura, she developed labour pains. It was then, the bus conductor, R Saroja, alerted the driver who halted the bus. With the help of other female passengers on board the bus, Saroja helped Swetha in safely delivering a baby girl in the bus. Later, she was shifted to the nearby Government Maternity Hospital for

better treatment. TGSRTC MD VC Sajjanar, congratulated the female passengers and conductor Saroja who helped in the safe delivery. DESK 9

**ALL INDIA RADIO : HYDERABAD**

**- REGIONAL NEWS BULLETIN 5th JULY, 2024**

**SDP : HR PAGE NO: 04**

**CHARLA:** Charla Police officials distributed mosquito nets to 40 families in Korkat Padu village of Charla mandal in Bhadradri Kothagudem district. The Charla Inspector Raju Verma conducted cordon and search operation in the village, which is a Maoist-affected area. Later, the police met with all villagers and distributed mosquito nets to 40 families living there. Due to rainy season there is possibility of outbreaks of fevers like dengue and malaria the mosquito nets were distributed to the people of agency areas. The police officials informed villagers said that if they spot any new persons they should inform police. PTC/BKGM

**HEADLINES**

1. State government to establish Pharma clusters on the peripherals of Outer Ring Road (ORR) and introduce new policies in power sector.
2. Left parties staged protest demonstrations at the district collectorate offices in protest against the auction of Singareni coal blocks today.
3. NEET-PG Entrance Examination 2024 will be held on 11th of next month and to be conducted in two shifts.
4. Six Members of the Legislative Council (MLCs) of BRS joins the Congress party in the presence of Chief Minister Revanth Reddy in Hyderabad yesterday night.

**ORDER**

IPC – SINGARENI – NEET PG EXAM – NALSARA - CHARLA -

**BREAK**

GANG – JOINED – BRS - TGSRTC – BHARAT GAURAV - OTHER ITEMS IF ANY…..